



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com








హైదరాబాద్ | మంగళవారం 24-11-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక:96 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# నగర ప్రజలపై సిఎం కెసిఆర్ వరాల జల్లు

**ప్రజలకు ఉచితంగా మంచినీటి సరఫరాకు హామీ**
**డిసెంబర్ నుంచి బిల్లులు కట్టేది లేదని వెల్లడి**
**సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా**
**థియేటర్లకు విద్యుత్ బిల్లుల రద్దు**
**హైదరాబాద్ అభివృద్దికి ఓటేయాలని కెసిఆర్ పిలుపు**
**తెలంగాణ భవన్‌లో పార్టీ ప్రణాళిక విడుదల**

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల దృష్ట్యా సిఎం కెసిఆర్ జంట నగరాల ప్రజలపై వరాల జల్లు కురిపించారు. సాధారణ ప్రజలపట్ల కరుణ చూపారు.న వివిధ వర్గాలకు తాయిలాలు ప్రకటిస్తూ పార్టీ ప్రణాళికను విడుదల చేశారు. గొన్న నగరంగా తీర్చిదిద్దున్న క్రమంలో నగర ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అభివృద్దికి ఓటేయాలన్నారు. నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పామని, దానిని కాపడుకుందామని పిలుపునిచ్చారు. ఇకపోతే హామీలో భాగంగా 20 వేల లీటర్ల లోపు మంచినీటిని వాడుకునే వారికి డిసెంబర్ నెల నుంచి ఉచితంగా తాగునీరు సరఫరా అందించనున్నట్లు ప్రకటించారు. వినియోగదారులు ఒక్క రూపాయి కూడా ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. పేదలు, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతివారు నివసించే ఈ నగరంలో ప్రజల మీద కొంత భారాన్ని తీసేయాలని యోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం కెసిఆర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు సంబంధించి కేసీఆర్ సంచలన హామీలు ప్రకటించారు. ఆయన ఇచ్చిన హామీలలో ముఖ్యంగా డిసెంబర్ నుంచి నీటి బిల్లు కట్టాల్సిన పని లేదు.ఇక ఉచితంగా తాగునీరు సరఫరా చేస్తామని ఆయన ప్రకటించారు. అలాగే 24 గంటలు నీటి సరఫరా చేస్తామని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా సెలూన్‌లకు ఉచిత విద్యుత్ కూడా ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమలు , షాపులు, ఆరు నెలల మినిమం విద్యుత్ బిల్లులు రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక 40 వేల సినిమా కార్మికులకు రేషన్ కార్డు ఇస్తున్నామని ఆయన ప్రకటించారు. అలాగే థియేటర్స్ విద్యుత్ చార్జీలు ప్రారంభం అయ్యే దాకా రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. చిన్న సినిమాలకు రాష్ట్ర జీఎస్టీ వాటా కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కెసిఆర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశంలోనే ఒక నిజమైన కాస్మోపాలిటన్ నగరంగా గొప్ప చారిత్రకనగరంగా హైదరాబాద్ ప్రసిద్ధిగాంచిందన్నారు. ఈ నగరానికి చరిత్ర, సంస్కృతిగల నగరం ఎవరు ఇక్కడి నుంచి వచ్చినా అక్కున చేరుకుందన్నారు. దేశంలోని చాలాచోట్ల కనిపించవుకానీ మనదగ్గర గుజరాతీ గల్లీ,



పార్సిగుట్ట, అరబ్‌గల్లీ, బెంగాలీ, కన్నడ, తమిళ సమాజం నుంచి ఇక్కడ వచ్చి మన సంస్కృతిలో లీనమైమయ్యాయి అన్నారు. వారివారి ఆచారాలు, పండుగలు గొప్పగా నిర్వహించుకునే.. ఒక అందమైన పూల బొకేలాంటి నగరం హైదరాబాద్ నగరం అన్నారు. అందర్నీ కడుపులోకి పెట్టుకొని నగరం చూసుకుంటుందన్నారు. ఈ నగరాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం విశ్వవ్యాప్తంగా తీర్చిదిద్దే ఎజెండాను టీఆర్ఎస్ అమలు చేస్తుందన్నారు. ఇందులో చాలావరకు విజయం సాధించామని అన్నారు. ఇంకా అభివృద్ది చెందాల్సి ఉందన్నారు. జంట నగరాల్లో నేడు మంచి నీటి కొట్లాటలు లేవని, గతంలో శివారు ప్రాంతాల్లో నీటి సమస్యలు ఉండేవన్నారు. ఇప్పుడవన్నీ మిషన్ భగీరథతో పుణ్యమాని కనుమరుగయ్యాయన్నారు. నగరంతో పాటు నగర శివారులోని హెచ్ఎండీఏ పరిధిలో కూడా పుష్కలంగా మంచినీటి సరఫరా జరుగుతుందన్నారు. ఇది ప్రజలందరి కండ్ల ముందన్నారు. ఇలాంటి నగరాన్ని ఇంకా అపురూపంగా, గొప్పగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇఅద్భుతమైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో దేశంలో రెండోస్థానంలో ఉ_న్నామన్నారు. హైదరాబాద్‌కు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని, అవన్నీ కూడా విజయవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో దేశంలో రెండోస్థానంలో ఉన్నామన్నారు. హైదరాబాద్‌కు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని, అవన్నీ కూడా విజయవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయని, పూర్తిస్థాయి పారదర్శకంగా, అవినీతి రహితంగా పరిశ్రమలు విధానం తీసుకువచ్చామని, ప్రస్తుతం తీసుకువచ్చి నటువంటి ధరణి పోర్టల్ విషయంలో కానీ, అదే విధంగా టీఎస్ బీ–పాస్‌గానీ, టీఎస్ ఐ–పాస్ గానీ ప్రపంచవ్యాప్తంగా ప్రజల, పారిశ్రామిక వేత్తల మన్ననలు పొందుతున్నాయన్నారు. ఇవన్నీ విశ్వవేదికపై పెద్దకీర్తిని హైదరాబాద్‌కు తీసుకువచ్చాయన్నారు. అలాగే ఇన్‌ఫ్రాస్టక్చర్ క్రియేషన్‌లోనూ ముందుకు దూసుకెళ్తున్నామని, నగరాన్నీ మరింత పట్టుదలతో ముందుకు తీసుకెళు_న్నామన్నారు. ఇక్కడనున్న అనేక ప్రాంతాలు, విభిన్న సంస్కృతులకు చెందిన పేద, ధనిక ప్రజలందరినీ సమదృష్టితో చూస్తూ, మంచి విధానంతో, సామరస్యపూర్వక వాతావరణంలో నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రజలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో జంటనగరాల భవిష్యత్, భాగ్యం కోసం టీఆర్ఎస్ ప్రతిపాదిస్తున్న ఎజెండాను అర్థం చేసుకొని, టీఆర్ఎస్‌తో హైదరాబాద్ అభివృద్ధి ప్రయాణంలో చేయిచేయి కలిపి ముందుకు రావాలని, టీఆర్ఎస్ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించాలని కోరారు. గతంలో ఇచ్చిన విజయం కంటే ఉన్నతమైన విజయాన్ని చేకూర్చాలని జంటనగరాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రణాళికను ప్రకటించారు. జీహెచ్ఎంసీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్షౌరశాలలు(సెలున్లు)కు ప్రభుత్వం డిసెంబర్ నెల నుంచి ఉచిత విద్యుత్ సరఫరా చేయనుందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. నాయి బ్రాహ్మణులు చాలా కాలంగా కోరుతున్న ఈ కోరికను రాబోయే డిసెంబర్ నుంచి ప్రభుత్వం నెరవేర్చ నున్నట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణుల ఆర్థిక పురోభివృద్ధికి ఈ చర్య తోడ్పడుతుందని సీఎం పేర్కొన్నారు. మన హైదరాబాద్ అందరికంటే ముందు అభివృద్ధిలో ముందు ట్యాగ్‌లైన్‌తో సీఎం పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. హైదరాబాద్ నగర సమగ్ర, సుస్థిర అభివృద్ధికి టీఆర్ఎస్ పార్టీ ప్రతిపాదిస్తున్న ఎన్నికల ప్రణాళిక అన్నారు. సుందరమైన, పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన నగరం దిశగా ప్రయాణానించేందుకు అండదండలివ్వాల్సిందిగా కోరారు.

# దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

**సెకండ్‌వేవ్ మరింత తీవ్రంగా ఉంటుందన్న హెచ్చరికలు**
**అప్రమత్తంగా ఉండాలంటూ రాష్ట్రాలకు సుప్రీం హెచ్చరికలు**
**గుజరాత్,అసోం,మహారాష్ట్ర,ఢిల్లీల తీరుపై ఆగ్రహం**
**తక్షణం నివేదిక సమర్పించాలని ఆదేశాలు**

న్యూఢిల్లీ,నవంబర్23(ఆర్ఎన్ఎ): దేశంలో కోవిడ్19 కేసులు మళ్లీ పెరుగుతున్న క్రమంలో..సెకండ్ వేవ్ మరింత ప్రమాదకరంగా పరిణమించనుందన్న ఆందోళనల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలను హెచ్చరించింది. కొన్ని రాష్ట్రాల నుంచి కోవిడ్ రిపోర్ట్ కోరింది.ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, అస్సాం రాష్ట్రాలు.. రెండు రోజుల్లోగా.. కోవిడ్19 పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని సుప్రీం పేర్కొన్నది. కరోనా వైరస్ నియంత్రణ కోసం తీసుకున్న చర్యలను వివరించాలని కోర్టు కోరింది. జస్టిస్ అశోక్ భూషణ్ నేతృత్వంలోని ధర్మాసనం కోవిడ్ కేసులపై విచారణ చేపట్టింది. గుజరాత్, ఢిల్లీలో విస్తృతంగా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రాలను కోర్టు మందలించింది. డిసెంబర్ నెలలో పరిస్థితి మరింత భయానకంగా ఉండే అవకాశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు కోవిడ్ కేసుల పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ఈనెలలో భారీగా కేసులు పెరుగు తున్నట్లు సమాచారం అందుతోందని, అన్ని రాష్ట్రాలకు సంబంధించిన తాజా నివేదిక కావాలని, ఒకవేళ సంసిద్ధంగా లేకుంటే, అప్పుడు డిసెంబర్‌లో పరిస్థితి ఆందోళనకరంగా మారుతుందని కోర్టు అభిప్రాయ పడింది. మహమ్మారి కరోనా విజృంభణ నేపథ్యంలో గుజరాత్, ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కోవిడ్–19 కట్టడికై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో నివేదిక అందించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. డిసెంబరులో కరోనా మరింత తీవ్ర రూపం దాల్చనుందన్న వార్తల నేపథ్యంలో పరిస్థితులు దిగజారకముందే జాగ్రత్తపడాలని సూచించింది. ఈ రెండు రాష్ట్రాలతో పాటు మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇదే తరహా ఆదేశాలు జారీ చేసింది. అంతేగాక కరోనాపై సమర్థ వంతంగా పోరాడేందుకు వీలుగా కేంద్రం నుంచి ఎటువంటి సాయం కోరుకుంటున్నాయో కూడా నివేదిక అందజేయాల్సిందిగా సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు రెండు రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని జస్టిస్ అశోక్ భూషణ్, ఆర్ఎస్ రెడ్డి, ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెలలో కరోనా కేసులు భారీ స్థాయిలో పెరిగినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాబట్టి ప్రస్తుత కోవిడ్ పరిస్థితిపై నివేదిక అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మహమ్మారి పై యుద్దానికి పూర్తిస్థాయిలో సన్నద్ధం కాకపోతే డిసెంబరులో అత్యంత ఘోరమైన, విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, అసోంలలో గత కొన్నిరోజులుగా అధిక సంఖ్యలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే కోవిడ్–19 నిబంధనలు కఠినతరం చేసిన ఆయా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇక గడిచిన 24 గంటల్లో దేశంలో 44,059 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ఇప్పటివరకు భారత్‌లో నమోదైన కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 91 లక్షలు దాటింది. కరోనా మహమ్మారి కట్టడికి లాక్‌డౌన్ ఒక్కటే పరిష్కారమా అని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య వేగంగా పెరుగుతున్నందున ఢిల్లీలో తక్షణమే మళ్లీ లాక్‌డౌన్ విధించాలంటూ కౌశల్ కాంత్ మిశ్రా అనే వైద్యుడు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ డీఎన్ పాటిల్, జస్టిస్ ప్రతీక్ జలాన్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా 'కరోనా మహమ్మారి కట్టడికి లాక్‌డౌన్ ఒక్కటే పరిష్కారమా..?' అని కోర్టు ప్రశ్నించింది. ఒకవేళ లాక్‌డౌన్ మాత్రమే పరిష్కారం అనుకున్నా లాక్‌డౌన్ విధించడమనేది కోర్టు పరిధిలోని అంశం కాదని, అది పాలనాపరమైన విధానమని న్యాయస్థానం పేర్కొన్నది. లాక్‌డౌన్ విధించాలంటూ నేరుగా కోర్టునే కోరడాన్ని బట్టి చూస్తుంటే ఈ పిటిషన్ దాఖలు చేయడానికి ముందు పిటిషనర్ ఏ మాత్రం హోంవర్క్ చేయలేదనే విషయం అర్థమవుతుందని వ్యాఖ్యానించింది. కోర్టు లాక్‌డౌన్ విధిస్తుందని మీరు ఎలా అనుకున్నారని పిటిషనర్‌ను న్యాయస్థానం ప్రశ్నించింది. 'పిటిషన్ దాఖలు చేయడానికి ముందు ఎలాంటి అధ్యయనం చేయలేదా..?' అని మందలించింది. అతని పిటిషన్‌ను ఒక అసనవసరమైన లిటిగేషన్‌గా పేర్కొన్నది. అనంతరం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చుతున్నట్లు స్పష్టంచేసింది. మరోవైపు కోవిడ్ వ్యాక్సిన్ పంపిణీ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ .. మంగళవారం పలు రాష్ట్రాల సీఎంలతో వర్చువల్ సమావేశం నిర్వహించనున్నారు. కోవిడ్19 నియంత్రణ అంశంలో తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ఆయన సమీక్షించనున్నారు. ప్రస్తుతం పలు వ్యాక్సిన్ కంపెనీలు రెండవ, మూడవ దశ ట్రయల్స్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీకా అభివృద్ధి, పంపిణీ అంశాలను కూడా ఆయన తన భేటీలో చర్చించనున్నారు.

# ఏదో ఓ రోజు కరాచీ భారత్‌లో భాగం కావాల్సిందే

**దేవేంద్ర ఫెర్నాండిస్ వ్యాఖ్యలపై సంజయ్ రౌత్ స్పందన**
**ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కలపండని హెచ్చరిక**

ముంబై,నవంబర్23(ఆర్ఎన్ఎ): కరాచీ స్వీట్స్, కరాచీ బేకరీ.. ఈ షాపులు ముంబైలో చాలా ఫేమస్. అయితే ఆ షాపు నుంచి కరాచీ పేరును తీసివేయాలని శివసేన నేత నితిన్ నందగోవ్కర్ ఇటీవల ఆ షాపు ఓనర్లను బెదిరించారు. పాకిస్థాన్‌లో ఉన్న కరాచీ పట్టణం పేరును స్వీట్ షాపుకు పెట్టడాన్ని శివసేననేత తప్పుపట్టారు.

ఆ పేరును తీసి.. మరో పేరును మరాఠీలో పెట్టాలంటూ షాపు ఓనర్లను నితిన్ వత్తిడి చేశారు.

దానికి సంబంధించి ఓ వీడియో ఇటీవల వైరల్ కూడా అయ్యింది. ఈ వివాదంపై శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ స్పందిస్తూ.. కరాచీ పదం తొలగింపు తమ పార్టీ విధానం కాదన్నారు. అయితే ఈ వివాదంపై ఆ రాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా స్పందించారు. ఏదో ఒక రోజు కరాచీ మన దేశంలో భాగం అవుతుందని అభిప్రాయపడ్డారు. కరాచీ వివాదాంపై ఓ జర్నలిస్టు వేసిన ప్రశ్నకు ఫడ్నంస్ స్పందిస్తూ.. అఖండ భారత్ సిద్దాంతాన్ని తాము నమ్ముతామని, ఏదో ఒక రోజు కరాచీ పట్టణం.. మన దేశంలో భాగంగా మారుతుందని ఆయన అన్నారు.

అయితే మాజీ సీఎం చేసిన వ్యాఖ్యల పట్ల మంత్రి నవాబ్ మాలిక్ రియాక్ట్ అయ్యారు. మన దేశంలో ఏదో ఒక రోజు కరాచీ కలుస్తుందని ఫడ్నవీస్ అన్నారని, ఇండియా, బంగ్లాదేశ్, పాక్ దేశాలు భౌగోళికంగా ఒక్కటి కావాలని, ఈస్ట్, వెస్ట్ జర్మనీలను కలిపేందుకు.. బెర్లిన్ గోడను ధ్వంసం చేయగలిగితే.. మరి అఖండ భారత్ కోసం ఇండియా, పాక్, బంగ్లాదేశ్‌లను ఎందుకు కలపారాదు అని మాలిక్ అన్నారు. ఒకవేళ మూడు దేశాలను బీజేపీ ఏకం చేయాలనుకుంటే.. ఆ ప్రయత్నాలను తాము స్వాగతిస్తా మన్నారు. కరాచీ బేకరీ, కరాచీ స్వీట్స్ షాపులు.. ముంబైలో 60 ఏళ్ల నుంచి వ్యాపారం చేస్తున్నాయి.

వాస్తవానికి పాకిస్థాన్‌లో కరాచీతో వారికి సంబంధం లేదని, కానీ పేరు మార్చాలన్న డిమాండ్ తమ పార్టీది కాదు అని సంజయ్ రౌత్ అన్నారు. కరాచీ ఏదో ఒకరోజు భారతదేశంలో భాగం అవుతుందంటూ బీజేపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యలపై శివసేన అధికార ప్రతినిధి సంజయ్ రౌత్ వ్యంగ్యంగా స్పందించారు. 'ముందుగానైతే పాకిస్థాన్ ఆక్రమించుకున్న పాకిస్థాన్‌ను భారత్‌లో భాగం చేయండి. ఆ తర్వాత కరాచీ గురించి ఆలోచిద్దాం' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు.

# ఆలయాల్లో కార్తీక సోమవారపు సందడి

**నదీతీరాల్లో స్నానాలు చేసిన భక్తులు**
**కాళేశ్వరం, వేములవాడ, బాసరలకు పోటెత్తిన భక్తులు**
**తుంగభద్ర పుష్కరాలకు కార్తీక శోభ**

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): కార్తీక సోమవారంతో తెలంగాణ శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే నదుల్లో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక సందడి పెరిగింది. కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా ఉదయం నుంచే భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరిలో స్నానాలు చేసి గోదావరి మాతకు సైకతలింగంతో పూజలు చేసారు. అనంతరం గోదావరిలో దీపాలు వదిలి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్నారు.

కార్తీక సోమవారం సందర్భంగా భద్రాచలంలో భక్తులు పెద్దసంఖ్యలో గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరిం చారు. గోదావరి తీరంలో ఇవాళ వేకువజాము నుంచే భక్తుల సందడి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శైవ క్షేత్రాలు భక్తుల ప్రత్యేక పూజలు, దీపారాధనలతో కాంతులీనాయి. కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడ రాజన్న అలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం స్వామివారికి ప్రాతఃకాల పూజల అనంతరం ఆలయ స్నానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో 11 మంది అర్చకులు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాల మధ్య మహాలింగార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువజామునుండే భక్తులు కోడె మొక్కు చెల్లించుకోవడం కోసం క్యూ లైన్ లో రెండుగంటల పాటు నిలబడి టిక్కెట్టు తీసుకుని కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయంలో భక్తులు కొవిడ్ –19 నిబంధనలమేరకు భౌతిక దూరం పాటించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు,చండీ హోమాలు, కళ్యాణాలు నిర్వహించుకున్నారు. స్వామి వారిని దాదాపు 40 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. యాదాద్రి ఆలయంలో కార్తీక సందడి నెలకొంది. బాలాలయంలో భక్తులు బారుల తీరారు. వ్రతాల కోసం బారీగా తరలివచ్చారు. ఇకపోతే బాసర, ధర్మపురిల్లో గోదావరి స్నానాలకు భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే గోదావరి స్నానాలు చేసి బాసర అమ్మవారిని దర్శించుకున్నారు. ఇకపోతే తుంగభద్ర పుష్కరాల సందర్భంగా అలంపూర్ క్షేత్రంలో భక్తులు పోటెత్తారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులతో పుష్కర ఘాట్లు కిటకిటలాడాయి. భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి.

## చరిత్రలో నేటినిజం



ఆదరణా నొందు గతిలో
మేదుర మగు నటన జూపి ఒసం చినథతిలో
అందా ళ్ళ్యము నొందించుచు
మోదము ప్రేక్షకుల కిడె "నమోల్‌పాలేకర"

(నవంబర్ 24 అమోల్ పాలేకర్ జన్మదినం..)

–రాధశ్రీ
సెల్: 9494481210



# అందుబాటులోకి ఎంపిల గృహ సముదాయం

**76 కొత్త ఫ్లాట్లను ప్రారంభించిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,నవంబర్23(ఆర్ఎన్ఎ): పార్లమెంట్ సభ్యుల కోసం నిర్మించిన బహుళ అంతస్తుల నివాస భవనాలను ప్రధాన మంత్రి నరేంద్ర వెూదీ సోమవారం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ ఫ్లాట్లను న్యూఢిల్లీలోని డాక్టర్. బి.డి.మార్గ్‌లో కట్టారు. 80 ఏండ్లు పైబడిన ఎనిమిది పాత బంగళాలకు చెందిన భూమిలో ఈ 76 ఫ్లాట్ లను నిర్మించారు. 'ఎంపీల గృహ వసతి చాలా కాలంగా పరిష్కారం కాకుండా అలాగేఉంది. దానిని ఇప్పుడు పరిష్కరించడం జరిగిందని ' ప్రధాన మంత్రి నరేంద్ర వెూడీ చెప్పారు. దశాబ్దాల నాటి నమస్యలను తప్పించుకు తిరిగితే సమసిపోవు, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తేనే అవి కొలిక్కి వస్తాయి అని ఆయన అన్నారు. చాలా సంవత్స రాలుగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు ఢిల్లీలో అనేకం ఉన్నాయి, వాటిని ఈ ప్రభుత్వం చేపట్టి అనుకున్న కాలాని కంటే ముందుగానే పూర్తి చేసిందన్నారు. వాటిని ఒక దాని తరువాత మరొకటిగా ఆయన ప్రస్తావించారు. చాలా కాలం పాటు పరిష్కారం కాకుండా ఉన్న కేంద్రీయ సమాచార సంఘం కొత్త భవనాన్ని, ఇండియా గేట్ సమీపంలో యుద్ధ స్మారకాన్ని, జాతీయ రక్షకభట స్మారకాన్ని ఈ ప్రభుత్వం నిర్మించిందని ఆయన అన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధి నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి

**డబుల్ ఇళ్లను ఎందుకు నిర్మించలేక పోయారు**
**వరదనిధులను మింగిన టిఆర్ఎస్ నేతలను ఓడించండి**
**గోల్నాక, కాచిగూడ ప్రచారాల్లో కిషన్ రెడ్డి పిలుపు**

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ పేరు చెప్పి కోట్ల రూపాయాలను దోచుకున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 67వేల కోట్లు ఖర్చుపెట్టామన్న మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయన్నారు. వరదనిధులను కూడా పంచుకున్న ఘనులు టిఆర్ఎస్ నేతలని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి బిజెపినే గెలిపించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబర్‌పేట,కాచిగూడల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోల్నాక డివిజన్ భాజపా అభ్యర్థి కత్తుల సరితకు మద్దతుగా సోమవారం ఉదయం గోల్నాకలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ వరదబాధితుల కోసం అంటూ కేటాయించిన 500కోట్లను మింగారని, బాధితులను మోసం చేశారని మండిపడ్డారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా ఓట్లు అడిగే హక్కు కేసీఆర్, కేటీఆర్‌కు లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు గోల్నాకలో ఇళ్ల నిర్మాణానికి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఐదేళ్లు పూర్తయినా ఒక్క ఇటుక కూడా వేయలేదు. ప్రజలు నిలదీస్తారనే భయంతోనే శిలాఫలకాన్ని తీసేశారు. ఇళ్లు ఎందుకు ఇవ్వలేదో ప్రచారానికి వచ్చే తెరాస నేతలను ప్రశ్నించాలని అన్నారు.గత ఎన్నికల్లో భాజపా నాలుగు స్థానాలే గెలిచింది. ఈ ఎన్నికల్లో భాజపాపై నగర ప్రజలు విశ్వాసంతో ఉన్నారు. జీహెచ్ఎంసీ మేయర్ పీఠాన్ని భాజపా కైవసం చేసుకుంటుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసి ఆఫీస్ పై బీజేపీ జెండా ఎగరేస్తామని అన్నారు. అలాగే కాచిగూడ డివిజన్ లో సుడిగాలి పర్యటన చేశారు. కాచిగూడ డివిజన్ బీజేపి అభ్యర్థి ఉమా రమేష్ యాదవ్ తరుపున ప్రచారం లో పాల్గొన్న సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హమీలను పూర్తిగా మర్చిపోయారని టీఆర్ఎస్ పాలనను దుయ్యబట్టారు. వర్షాల బాధితులకు రూ.10 వేల ఆర్థిక సాయం ఆదర బాదరా గా ఇష్టానుసారం పంచారని ఆయన విమర్శించారు. 40మంది హైదరాబాద్ వరదల్లో చనిపోయా రని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ నేతలు 4 వేల కోట్లతో మూసిని అభివృది చేస్తాం అన్నారు? అభివృద్ధి మాత్రం జరగలేదు.. ఓట్లు మాత్రం వేయించుకుని ప్రజలను వెూసం చేశారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి హైదరాబాద్ లో అభివృద్ధి పనులకు 67వేల కోట్లు ఖర్చు చేశామంటున్నారు.. ? అవి ఎవరికి ఇచ్చారు.. ? ఎవరి జేబులోకి వెళ్లాయో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఎంఐఎం తో కలిసి టిఆర్ఎన్ నేతలు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని.. అందుకే టీఆర్ఎస్ ను ప్రజలు ఎవరూ నమ్మొద్దని ఆయన సూచించారు. గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.



కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడకు పోటెత్తిన భక్తులు

# రాజకీయమంటేనే ఎత్తులు..జిత్తులు..!

నేటినిజం
మంగళవారం 24-11-2020

రాజకీయమంటేనే ఎత్తులు..జిత్తులు.. ఎదుటి పక్షాలను బురిడీ కొట్టించడం..ఆత్మరక్షణలో పడేట్లు చేయడం.. ఇందులో ఏ పార్టీ అయినా రాటుదేలాల్సిందే. సంప్రదాయ రాజకీయాలకు కాలం చెల్లింది. మడికట్టుకుని ...సిద్దాంతాలు వల్లిస్తూ రాజకీయాలు నడపే రోజులు పోయాయి. అవతలి వారు ఒకటి అంటే నాలుగు అనేట్లుగా ఉండాలి. చెంప ఛెల్లుమనేలా విమర్శలు గుప్పించాలి. వారు గుక్కతిప్పుకోకుండా చేయాలి. ప్రజల్లో ఎదుటివారి ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడాలి. వారు సమాధానం చెప్పుకోలేని ఆత్మరక్షణలో పడేలా చేయాలి. నిజాయితీగా ఉన్నానని చెబితే ప్రజలు కూడా నమ్మరు. దగ్గరకు రానీయరు. వెన్నంటి ఉండరు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టాలన్న సామెత ఆధునిక రాజకీయాలకు బాగా సరిపోతుంది. అందులో ప్రస్తుతం బిజెపి బాగా రాటుదేలింది. టిఆర్‌ఎస్ తెలంగాణ సెంటిమెంట్‌తో ఇంతకాలం నెట్టుకుంటూ వచ్చింది. దానిని నిలబెట్టుకోవడంలో నేతలు విఫలమయ్యారు. ఎక్కడిక్కడ ప్రజల ముందే దోపిడీ జరుగుతున్నా నేతలు పట్టించుకోవడం లేదు. టిఆర్‌ఎస్ నేతలు అన్ని స్థాయిల్లో అవినీతిలో మునిగారు. సిఎం కెసిఆర్ ఎంతగా చెప్పినా అవినీతి పంకిలంలోనే వారు మగ్గుతున్నారు. హైదరాబాద్‌లో అయితే కబ్జాలు, బెదిరింపులు, దోచుకోవడం సర్వసాధారణంగా మారింది. ఈ దశలో ప్రజలు వారి అవినీతిని ఇంకా ఆదరిస్తారని అనుకోవడానికి లేదు. ఎంత ఆధునిక రాజకీయమైనా కొంతయినా ప్రజాసేవ చేయాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. పైసలు పడేస్తే ఓట్లు వేస్తారన్న అతినమ్మకం పనికారాదు. ఇవన్నీ బగా వంటపట్టించుకున్న ఆధునిక బిజెపి టిఆర్‌ఎస్‌కు ధీటుగా తెలంగాణలో వ్యూహాలు రచిస్తోంది. అందుకే ముల్లును ముల్లుతో తీయాలని చూస్తోంది. వజ్రాన్ని వజ్రంతో కోయాలని తెలుసుకుంది. ఆ మేరకు రాష్ట్రంలో మొదలు పెట్టిన రాజకీయంలో దుబ్బాకతో విజయం దక్కింది. ఇప్పుడు గ్రేటర్‌లో అదే పద్దతిని ఎంచుకుంది. బండి సంజయ్ పార్టీ అధ్యక్షుడు అయ్యాక దూకుడు మొదుల పెట్టారు. వరదబాధితులకు సాయానికి సంబంధించిన లేఖతో బిజెపిని ఇరుకున పెట్టాలని చూసిన టిఆర్‌ఎస్‌ను కుడితిలో పడ్డ ఎలుకలా చేశారు. ఇకపోతే టీఆర్‌ఎస్ తొలి,మలిసారి అధికారంలోకి వచ్చాక చేరికలతో ఎదుటి పక్షాలను లేకుండా చేసుకోవాలన్న ఆలోచన చేసింది. ఇందులో కాంగ్రెస్‌ను దెబ్బ తీయాలన్న లక్ష్యంతో ముందుకు సాగింది. ప్రతిపక్షం అన్నది లేకుండా చేసుకుంది. మీడియా కూడా సైలెంట్ అయ్యింది. ఇలా టిఆర్‌ఎస్ అనుసరించిన అదే తోవలో ఇప్పుడు బిజెపి నడుస్తోంది. దీనికితోడు కేంద్రంపై యుద్ధం ప్రకటించిన కెసిఆర్‌ను దెబ్బ తీయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. అందులో భాగంగా అందివచ్చిన గ్రేటర్ ఎన్నికల్లో లబ్ది పొందడం ద్వారా అధికార టిఆర్‌ఎస్‌కు ఝలక్ ఇవ్వాలని చూస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం దక్కక న్నా.. హైదరాబాద్‌లో రెండంకెల సీట్లతో బిజెపి గట్టి పోటీని మాత్రం ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అందుకే ఎదుటి పార్టీల వారిని చేర్చుకోవడం ద్వారా తన బలాన్ని,గళాన్ని పెంచుకో-లని సంజయ్ బండి లాగుతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు అటూఇటూ దూకడం షరా మామూలే. అదీ అధికార పార్టీలోకి దూకుతారు. కానీ ఇక్కడ విచిత్రంగా విపక్ష పార్టీ కూడా కాని బిజెపిలోకి జబాబడా నేతలు క్యూ కడుతున్నా రన్న ప్రచారం సైలెంట్‌గా సాగుతోంది. అలాంటి సందేశాన్ని ఇప్పుడు ఇస్తున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పిన నాయకు లు..అధికారం అటు ఇటు కాగానే జెండా మార్చేస్తుం టారు. కానీ పరిస్థితి అదే అయినా కొంచెం వేరుగా ఉంది. ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల సమయంలో వివిధ పార్టీల్లో సైలెంట్‌గా ఉండిపోయిన నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. బిజెపి అయితే అధికార టిఆర్‌ఎస్‌ను ఢీకొనే స్వరం పెరుగుతుందని భావిస్తున్న వారు చేరడానికి సై అంటున్నారు. ఇన్నాళ్లు టీఆర్‌ఎస్ బాట పట్టిన నాయకులు.. ఇప్పుడు కాషాయం జెండా పట్టుకునేందుకు సిద్ధమవు తున్నారు. ఇలా కాంగ్రెస్ సీనియర్లు.. కాస్త బలమైన క్యాడర్ ఉన్న వారిని లాగే పనిలో పడింది బీజేపీ. కాంగ్రెస్ అధికార ప్రతినిధులు మొదలుకుని.. నియోజకవర్గ ఇంఛార్జ్‌ల వరకు ఎవరిని వదలకుండా వరస పెట్టి కమలనాథులు సంప్రదింపులు జరుపుతున్నారు. అందులో అధికార టిఆర్‌ఎస్ నేతలు కూడా ఉండడం విశేషం. మండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్‌తో చర్చలు జరపడం అన్నది అధికార పార్టీకి ఝలక్ ఇచ్చేదే. దుబ్బాకలో గెలుపు తర్వాత జోష్‌మీద ఉన్న కమలనాథులు.. గ్రేటర్ ఎన్నికల సమయంలో ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరతీశారు. ఈ క్రమంలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ లాంటి నేతలను లాగేలా చేశారు. బీజేపీలో చేరికలు అనేవి ఇంకా చర్చల దశలోనే ఉన్నా.. అధికార పార్టీలో సైలెంట్‌గా ఉన్న నేతలను కూడా బిజెపి టార్గెట్ చేస్తోంది. దుబ్బాక ఫలితాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మొత్తం బీజేపీ పాగా వేస్తుందా..అన్న రీతిలో ప్రజల్లో ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆలస్యం చేస్తే తర్వాత బీజేపీలో సరైన ప్రాధాన్యం లభిస్తుందో లేదో అని కొందరు కాషాయం కండువా కప్పుకోవడానికి ఉత్సాహం పడుతున్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను కూడా బిజెపి బాగానే ఉపయోగించుకుంటోంది. దానితోనే అధికార టిఆర్‌ఎస్‌ను నిలదీస్తోంది. దీనికి తోడు బండి సంజయ్ హిందుత్వను బాగాను ఎత్తుకుంటున్నారు. భాగ్యలక్ష్మి ఆలయం దగ్గర హల్‌చల్ చేయడమే గాకుండా భాగ్యలక్ష్మి పేరుతోనే భాగ్యనగరం పేరు వచ్చిందని కొత్త సెంటిమెంట్‌ను తెరపైకి తెచ్చారు. మొత్తంగా అధికార టిఆర్‌ఎస్‌కు గతంలో లాగా అంత ఈజీ కాదన్న విషయం స్పష్టమయ్యింది. గతంలో లాగా ఈ ఎన్నికలు నల్లేరుపై నడకకాకపోవచ్చు. ఒంటరిగా గతంలో లాగా వంద సీట్లకు చేరువ కాకున్నా ఎంఐఎం సహకారంతో గ్రేటర్ పీఠాన్ని నిలబెట్టుకోవచ్చు. అయితే ఆ పార్టీ తడి బట్టేసుకుని పండుకునే పరిస్థితి లేదు. కరోనా దెబ్బలకు తోడు వరదల ముంపుతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. అలాగే ఎంఐఎంతో అతిగా దోస్తానా కూడా ప్రజల్లో వ్యతిరేక ప్రభావం చూపుతోంది. ఇవన్నీ బాగా పసిగట్టిన బిజెపి టిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనేందుకు వ్యూహాలు పన్నుతోంది. ఇవన్నీ ఏ మేరకు ఫలిస్తాయన్నది చూడాలి.

## 17స్థానాల్లో సిపిఐ పోటీ: చాడ

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం ఉమ్మడిగా బరిలోకి దిగుతున్నాయని, సీపీఐ 17 డివిజన్లలో పోటీ చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి వెల్లడించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఆగమేఘాలపై నిర్వహించడం, ప్రచారానికి కేవలం వారం రోజుల సమయమే ఉండటం విచారకరమన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సామాన్యులు, డబ్బులు లేని వారు పోటీ చేసే పరిస్థితులు చాడ వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలంటేనే డబ్బు మయం అనే పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుత ప్రజా స్వామ్యంలో సామాజికసేవకు ప్రాముఖ్యత లేకుండా పోయిందన్నారు. కార్పొరేట్ సంస్థల వ్యక్తులు, భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎన్నికల్లో పోటీ చేస్తూ ప్రజా భక్షకులుగా తయారవుతున్నారని ఆరోపించారు. పార్టీ అభ్యర్థుల జాబితాను ఆయన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజ మెత్తారు. రాష్ట్రంలో భారీ వరదలు, వర్షాల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లితే, కేంద్రం సాయం ఎందుకు అందించలేదో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. బాధితులతో బీజేపీ బురద రాజకీయాలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వెంటనే కేంద్రం తగిన సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రేటర్ ఎన్నికల్లోనూ బిజెపిదే గెలుపు

### -తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బాబూ మోహన్

తిరుమల,నవంబర్23(ఆర్ఎన్ఎ): దుబ్బాక గెలుపు అంటే...సీఎం కేసీఆర్‌పై గెలిచినట్లే అని బీజేపీ నేత బాబూమోహన్ అన్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ బిజెపి గెలుస్తుందని అన్నారు. సోమవారం తిరుమల శ్రీవారిని బాబూమోహన్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. అందుకే ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని తెలిపారు. రాబోవు ఎన్నికలలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని బాబూమోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## గణపతికి టీఆర్ఎస్ కండువా

### భజరంగ్ దళ్ ఆందోళన

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): నగరంలోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా గణపతి దేవునికి టీఆర్ఎస్ కండువా వేయడంపై భజరంగ్‌దళ్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల లక్ష్మీ గణపతి దేవునికి టీఆర్ఎస్ కండువా వేసిన వారిని అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు పట్టించుకోలేదని పోలీస్ స్టేషన్‌ను భజరంగ్ దళ్ ముట్టడికి యత్నించారు. ఎమ్మెల్సీ కవిత , ఎమ్మెల్యే ముఠా గోపాల్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ముట్టడికి వచ్చిన భజరంగ్ దళ్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.

## మండిబజార్‌లో వ్యక్తి దారుణ హత్య

వరంగల్,నవంబర్23(ఆర్ఎన్ఎ): వరంగల్ నగరంలోని మండిబజార్‌లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థులు ఆ వ్యక్తిని కత్తులతో పొడిచి చంపారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడు గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన రాజ్‌కుమార్‌గా గుర్తించారు. లడ్డు అనే వ్యక్తి పాత కక్షలతో ఈ హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆలయంలో ముద్దు సీన్ల చిత్రీకరణ

### నెట్‌ప్లిక్స్ సిరీస్‌పై విచారణకు ఆదేశం

భోపాల్,నవంబర్23(ఆర్ఎన్ఎ): ఓటీటీ మాధ్యమం 'నెట్‌ప్లిక్స్'లో ప్రసారమయ్యే 'ఎ సూటబుల్ బోయ్' సిరీస్‌పై మధ్యప్రదేశ్‌లో వివాదం రేగింది. ఇందులో ఉన్న ముద్దు సన్నివేశాలను మహేశ్వర్ పట్టణంలోని ప్రముఖ ఆలయంలో చిత్రీకరించారని భాజపా అనుబంధ విభాగం భారతీయ జనతా యువ మోర్చా(బీజేవైఎం) పోలీసులకు ఫిర్యాదు చేసింది. పైగా ఆ సన్నివేశంలో గుడిలో భజనలు వినిపించి భక్తుల మనోభావాలను కించపరిచారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తం మిశ్రా ఆదివారం విచారణకు ఆదేశించారు. ముద్దు సన్నివేశాలు ఆలయంలోనే చిత్రీకరించినట్టు తేలితే సిరీస్ నిర్మాత, దర్శకులపై చర్యలు తప్పవని హెచ్చరిం చారు.

ఈ విషయంలో నెట్‌ప్లిక్స్ క్షమాపణ చెప్పడంతో పాటు అభ్యంతరకర సన్నివేశాలను తొలగించాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. వివాదా స్పదమైన 'ఎ సూటబుల్ బోయ్'లో ఆలయం వేదికగా యువ జంట ప్రేమించుకున్నట్టు చూపిం చారు. ఈ సిరీస్ మీరా నాయర్ దర్శకత్వంలో రూపొందుతోంది. సలాం బోంబే, మాన్‌సూన్ వెడ్డింగ్, నేమ్‌సేక్ వంటి విమర్శకుల ప్రసంసలు అందుకున్న చిత్రాలకు ఈమె దర్శకురాలు.

## రాజస్థాన్ మంత్రి రఘుశర్మకు కరోనా పాజిటివ్

జైపూర్,నవంబర్23(ఆర్ఎన్ఎ): రాజస్థాన్ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి రఘుశర్మకు కరోనా నిర్ధారణ అయ్యింది. కరోనా పరీక్షలు చేయించుకోగా అందులో పాజిటివ్ వచ్చిందని అధికారులు తెలిపారు. మంత్రి రఘు శర్మ రాష్ట్రంలోని కెక్రీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆదివారం ఆయన

నియోజకవర్గంలో పర్యటించారు. క్యాంపు కార్యాలయంలో స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతుండటంతో ఎనిమిది జిల్లాల్లో కర్ఫ్యూ విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజధాని జైపూర్ సహా జోధ్‌పూర్, కోటా, బికనీర్, ఉదయ్‌పూర్, అజ్మీర్, అల్వార్, భిల్వారా జిల్లాల్లో గత శనివారం నుంచి రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూ విధిస్తున్నది. అదేవిధంగా మాస్కులు ధరించని వారికి విధించే జరిమానాను రూ.200 నుంచి రూ.500కు పెంచింది.

# మాజీ ఎంపీ కొండాదే ఆలస్యం

### గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూస్తున్న బిజెపి

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): మాజీ ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి బిజెపిలో చేరుతారా లేక వేచి చూస్తారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సర్వే సత్యనారాయణ ఎలాగూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. వ్యాపారవేత్త అయిన కొండకు ఏదో ఓ పార్టీ అండ కావాలి. టిఆర్ఎస్‌లో ఇమడలేక పోయిన ఆయన ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరడం వల్లా లాభం లేదని తెలుసుకున్నట్లు ఉన్నారు. అలాగే ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపికి చేరడం వల్ల ఆయనకు కూడా కలసి వచ్చే విషయమే. ఇటీవల గ్రేటర్ ఎన్నికల ఇంఛార్జ్‌గా వచ్చిన భూపేందర్ యాదవ్ ఆయనతో సమావేశం అయ్యారు. ఈ పరిణామం కాంగ్రెస్ వర్గాల్లోనూ కలవరం రేపింది. విశ్వేశ్వర్‌రెడ్డి ఉద్యమ సయయంలో టీఆర్ఎస్‌లో చేరి తర్వాత చేవెళ్ల నుంచి ఎంపీ అయ్యారు. అసెంబ్లీ ముందస్తు ఎన్నికల సమయంలో టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. టీఆర్ఎస్‌లో నేతలతో వచ్చిన విభేదాలు కావచ్చు.. కొందరు తనపై పెత్తనం చూపడం కావచ్చు.. అధికార పార్టీకి గుడ్‌బై చెప్పారు. సమయానికి తగ్గట్టుగా నిర్ణయం తీసుకుంటానని కొండా కూడా వెల్లడించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేసి స్వల్ప తేడాతో విశ్వేశ్వర్‌రెడ్డి ఓడిపోయారు. అయినా కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగానే పాల్గొంటున్నారు. అలాంటి విశ్వేశ్వర్‌రెడ్డిపై ఫోకస్ పెట్టింది బీజేపీ. విశ్వేశ్వర్‌రెడ్డి మాత్రం ఇంకా ఎటూ తేల్చలేదు. సయమం సందర్భాన్ని బట్టి నిర్ణయం తీసుకుంటానని తనతో మాట్లాడిన బీజేపీ నేత భూపేందర్ యాదవ్‌కు చెప్పారని అంటున్నారు. ఇకపోతే బీజేపీ నాయకత్వంతో కూడా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మంచి సంబంధాలే ఉన్నాయి. పైగా పార్టీ మారటం అనేది ఆయనకు పెద్ద ఇబ్బంది కాకపోవచ్చు. మరోవైపు కాంగ్రెస్‌లో కన్నా బిజెపిలోనే ఆయనకు మంచి అవకాశం ఉంటుంది. కాకపోతే కాంగ్రెస్‌లో చేరే సమయంలో టీఆర్ఎస్ మీద పోరాటం చేయటానికే వస్తున్నా అని ప్రకటన చేశారు. ఇప్పుడు టీఆర్ఎస్ మీద పోరాటం చేయటం కాంగ్రెస్ వల్ల కాదనుకుంటే బిజెపిని వేదికగా ఎంచుకున్నారని భావించాలి. కొండా చేరితే కాంగ్రెస్‌లో ఉన్న పలువురు కూడా చేరుతారని, అప్పుడు బిజెపిలో ఉండి అధికార టిఆర్ఎస్‌పై పోరాడవచ్చిన చాలామంది భావిస్తూ ఉండవచ్చు.

# ఉత్తర తెలంగాణపై దృష్టి సారించిన బిజెపి

### వివిధ జిల్లాల్లో నేతలతో నాయకుల మంతనాలు

### సైలెంట్‌గా ఉన్న నేతలను పార్టీలోకి తీసుకుని వచ్చే యత్నాలు

వరంగల్,నవంబర్23(ఆర్ఎన్ఎ): ఊహించినట్లుగానే రాజకీయ వలసలకు రంగం సిద్ధమవుతోంది. ఉత్తర తెలంగాణలో పలు జిల్లాల్లో అసమ్మతి నేతలను మళ్లీ తెరపైకి తీసుకుని రావడం ద్వారా బిజెపి బలాన్ని పెంచుకోకవాలని చూస్తోంది. ఇలా ప్రతి జిల్లాలో సైలెంట్‌గా ఉన్న నేతలను సంప్రదింపులు చేస్తున్నారు. కేవలం గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాక రానున్న రోజుల్లో బలపడే దృష్టితో బిజెపి నేతలు పావులు కదుపుతున్నారు. ఖమ్మంలో మాజీమంత్రి తుమ్మలను సంప్రదించారన్న ప్రచారం సాగినా..దానిని తుమ్మల స్వయంగా ఖండించారు. ఇకపోతే వరంగల్‌లో టిఆర్ఎస్ నుంచి బయటపడ్డ కొండా సురేఖ దంపతులు కూడా రాజకీయ వేదిక కోసం చూస్తున్నారు. వారు గతంలో కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం సాగింది. తాజాగా వారు బిజెపిలో చేరుతారా అన్న చర్చ నడుస్తోంది. అలాగే కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు మృత్యుంజయం ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. అలాగే గత ఎన్నికల ముందే బొడిగె శోభ చేరారు. ఇకపోతే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్, టీఆర్ఎస్‌ను వీడి బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు మంతనాలు ప్రారంభిం చినట్లు సమాచారం. దుబ్బాక ఉప ఎన్నిక ఫలితం తరువాత రాజకీయ వలసలు ఆరంభం కావచ్చని రాజకీయ పరిశీలకులు వేసిన అంచనాలు నిజమయ్యేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో స్తబ్ధుగా ఉన్న నేతలు ఇక ఆ పార్టీలో తమకు రాజకీయ భవిష్యత్తు ఉండకపోవచ్చన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్లు ఆ పార్టీకి చెందిన వర్గాలు చెబుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తెలుగుదేశం, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీల్లో ముఖ్య భూమిక పోషించిన మాజీ పార్లమెంటు సభ్యుడు రాథోడ్ రమేష్, ఆయన సతీమణితో పాటు ఖానాపూర్ ఎంపీపీలు కూడా బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కీలక నేతగా కొనసాగుతున్న నిర్మల్ మాజీ శాసనసభ్యుడు మహేశ్వర్‌రెడ్డి కూడా పార్టీ మారే యోచనలో ఉన్నారని ప్రచారం సాగుతోంది. అయితే ఆయన ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోయినా ముఖ్య అనుచరులు, కార్యకర్తలు బీజేపీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దాంతో ఆయన తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని చెబుతున్నారు. ఇక పేరు వెల్లడించేందుకు నిరాకరించిన మరో కాంగ్రెస్ నేత, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూడా బీజేపీలో చేరాలా వద్దా అనే విషయంపై అనుచరులు, ముఖ్య కార్యకర్తలతో మంతనాలు సాగిస్తున్నారని తెలుస్తోంది. అయితే వారు జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలను బట్టి నిర్ణయం తీసుకోవాలనే యోచన లో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే మంచిర్యాలకు చెందిన టీఆర్ఎస్ నాయ కుడు, మాజీ శాసనసభ్యుడు అరవింద్‌రెడ్డి కూడా కాషాయ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రస్తుతం రమేష్ రాథోడ్ వర్గం మొత్తం బీజేపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా రాజకీయాల్లో చక్రం తిప్పిన రాథోడ్ రమేష్‌కు గత శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకుండా టీఆర్ఎస్ మొండి చేయి చూపింది. దీంతో చివరి క్షణాల్లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని అదిలాబాద్ ఎంపీగా బరిలోకి దిగి టీఆర్ ఎస్ పార్టీని చావుదెబ్బ కొట్టారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ తరపున బరిలోకి దిగి సోయం బాపురావు అనూహ్య విజయం సాధించారు. దీంతో నాటి నుంచి రాథోడ్ రమేష్ వ్యూహాత్మకంగా బీజేపీ కేంద్ర నాయకత్వంతో మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం.

# నిర్బంధ విద్యను పట్టించుకోని ప్రభుత్వాలు

### మాతృభాష బోధనపై అపోహలు తొలగించాలి

### ప్రభుత్వ స్కూళ్ల పటిష్ఠతతోనే ఇంగ్లీష్‌కు చోటు

విజయవాడ,నవంబర్23(ఆర్ఎన్ఎ): కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళు ఉంటే తప్ప ఇంగ్లీష్ మీడియం ప్రతిపాదనలకు మద్దతు లభించదు. ప్రజలుకూడా తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపడానికి సిద్ధపడరని గుర్తించాలి. ఇది జరగకుండా ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం, మాతృభాషను దూరం చేయడం ద్వారా విద్యార్థుల మానసిక వికాసం అభివృద్ధి చెందదు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు నిర్బంధ విద్య చెప్పాలని, నిరక్షరాస్యత నిర్మూలించాలని విద్యా హక్కు చట్టం చెప్పింది. విదేశాలలో చదువుకోవాలన్నా, ఉద్యోగాలు చేయాలన్నా ఇంగ్లీషు విద్య ఉండాల్సిందే. ఎంతోమంది ఇప్పుడు అమెరికా తదితర దేవాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. వారంతా విధిగా ఆంగ్లం నేర్చుకున్న వారే. తెలుగు మీడియంలో చదువుకున్నా ఆంగ్లం నేర్చుకోవడం వల్లనే ఉద్యోగాలు చేస్తున్నారు. ఆ విధమైన స్థోమత ఉన్న తల్లిదండ్రులు లేకున్నా అప్పులు చేసి తమ పిల్లలకు ఎలాగూ ఆంగ్ల మాధ్యమం లోనే చదివించుకుంటున్నారు. గ్రామాల్లో మగ్గిపోతూ, దారీ తెన్ను తెలియని దళిత, వెనకబడిన బిడ్డల గురించి ఆలోచించాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. విద్యారంగంలో తీసుకోవాల్సిన సంస్కరణల గూర్చి ప్రభుత్వాలు అనేక కమిషన్లు వేశాయి. అవన్నీ కూడా మాతృభాష లోనే విద్యా బోధన జరగాలని పేర్కొన్నాయి. కొఠారి కమిషన్ తరగతి గదుల లోనే భావిభారత పౌరులు తయారవుతారని వ్యాఖ్యానించింది. కామన్ స్కూళ్లు పెట్టాలని సూచించింది. మాతృ భాషలోనే ప్రాథమిక విద్య ఉండాలని నొక్కిచెప్పింది. అంటే ప్రభుత్వం ద్వారానే మాతృభాషలో విద్య బోధించాలి. మన రాష్ట్రంలో నిరక్షరాస్యత సంపూర్ణంగా నిర్మూలించబడిందా? నూతన జాతీయ విద్యావిధానం 2019 ముసాయిదా కూడా ప్రాథమిక విద్య మాతృభాష లోనే బోధించాలని చెప్పింది. ఇంగ్లీషు మీడియం ద్వారా సంపూర్ణ అక్ష్యరాస్యత సాధ్యమా? కేరళలో దాదాపు సంపూర్ణ అక్ష్యరాస్యత సాధించారు. అది ఇంగ్లీషు ద్వారానే కాదు కదా? రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2009 లో సక్సెస్ స్కూళ్ల పేరుతో ఇంగ్లీషు మీడియంను కొన్ని పాఠశాలల్లో ప్రవేశ పెట్టారు. ఇంగ్లీషుపై ఆసక్తి వున్న వారు ఇంగ్లీషులో చదివారు. తెలుగులో యథాప్రకారం

గానే స్కూళ్లు నడిచాయి. దీనివలన అదనపు టీచర్లు అవసరం రావడంతో టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగింది. ఈ రోజు ఇంగ్లీషు బోధనే గనుక ప్రవేశ పెడితే తెలుగులో బోధిస్తున్న దాదాపు 30 వేల మంది టీచర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుంది. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతంలో ఏ మాత్రం చదువు లేని తల్లిదండ్రులు తెలుగులో బోధన జరుగుతున్నప్పుడే పట్టించుకోలేని వారు ఉన్నారు. విద్యార్థికి ఇటు తెలుగు రాక, అటు ఇంగ్లీషులో రాణించలేక రెండింటికి చెడ్డ రేవడిలా తయారవుతాడన్న భయాలు ఉన్నాయి. ఈ రోజు ఇంజనీరింగ్ విద్య చదువుకున్న గ్రామాల్లోని దళిత బిడ్డలకు తగిన ప్రావీణ్యత లేకపోవడంతో ఉద్యోగాలు లేక ఉపాధి పనులకు, బిల్డింగ్ కాంక్రీట్ పనులకు, వెళుతున్నారన్న సంగతి మనం గుర్తించాలి. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహిస్తామని ప్రకటిం చారు. దీంతో చాలా మంది విద్యాభిమానులు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీ టీచర్ల పోస్టుల భర్తీ చేయడం, లేబరేటరి సౌకార్యాలు కల్పించడం, ఇతర మౌలిక వసతులు కల్పించి పాఠశాలలను అభివృద్ధి చేస్తారనుకున్నారు. కానీ ఈయన ఇంగ్లీషులో బోధించడం ద్వారానే చైతన్య, నారాయణ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామనడం సమస్యను పక్కదారి పట్టించడమే అన్న విమర్శలు చేస్తున్నారు. ఇంగ్లీష్‌తో పాటు మాతృభాషపైనా పట్టు సాధించేలా స్కూళ్లను పటిష్టం చేయాలి.

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఇంట విషాదం

### మేనల్లుడు రోహిత్ సింగ్ ఆత్మహత్య

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): బీజేపీ గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజాసింగ్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మేనల్లుడు రోహిత్ సింగ్ గత రాత్రి 8.30 గంటలకు ఆత్మహత్య చేసుకుని మరణించారు. రాజాసింగ్ బావమరిది మనీష్ సింగ్ కుమారుడు రోహిత్ సింగ్(19). వీరి కుటుంబం కూడా రాజాసింగ్ కుటుంబంతోనే కలిసి ఉంటోంది. సోమవారం ఉదయం రోహిత్ అంత్యక్రియలు జరుగనున్నట్లు సమాచారం. మంగళ్‌హాట్‌లోని రాజాసింగ్ ఇంటి నుండి శీతలమాత స్మశానం వరకు అంతిమయాత్ర సాగనుందని బీజేపీ గోషామహల్ ఇన్చార్జి కృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే రోహిత్ సింగ్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నేడు బిజెపి నేతల బస్తీ నిద్ర కార్యక్రమం

### ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ప్రయత్నం

### తనతోపాటు నేతలంతా పాల్గొంటారని వెల్లడి

### పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జిలతో బండి సంజయ్ టెలి కాన్ఫరెన్స్

హైదరాబాద్,నవంబర్23(ఆర్ఎన్ఎ): మంగళవారం జీహెచ్ఎంసీ పరిధిలో భాజపా బస్తీ నిద్ర కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. సోమవారం ఉదయం పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జిలతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బస్తీ నిద్ర కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని నేతలకు సూచించారు. తనతో పాటు పార్టీకి చెందిన సీనియర్ నాయకులు వీలైనంత మేరకు బస్తీ నిద్ర చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా సామాన్యులు నివసించే ప్రాంతాల్లోనే నిద్ర చేయాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. బస్తీల్లోని ప్రజలు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకొని వారితో మమేకం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు చేరువ కావడానికి 'బస్తీ నిద్ర' ఉపయోగపడుతుందని దాని ప్రాధాన్యతను వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భాగంగా బీజేపీ 'బస్తీ నిద్ర' కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నాయకులను, కార్యకర్త లను, డివిజన్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పిలుపునిచ్చారు. 'బస్తీ నిద్ర' కార్యక్రమంలో తనతో పాటు పార్టీకి చెందిన సీనియర్ నాయకులు వీలైనంత మేరకు బస్తీ నిద్ర చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సామాన్యులు నివసించే ప్రాంతాల్లోనే నిద్ర చేయాలని, బస్తీల్లో ఎదుర్కొనే సమస్యలు తెలుసుకుని వారితో మమేకం కావాలని కోరారు. బీజేపీ కార్పొరేటర్లు గెలిచిన తరువాత కూడా బస్తీ నిద్ర కార్యక్రమాన్ని వారానికి ఒక రోజు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారనే విషయాన్ని'బీజేపీ బస్తీ నిద్ర' కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలని బండి సంజయ్ కోరారు

## జిల్లా స్థాయి కబడ్డీలో నూకలమర్రి ఘన విజయం

### కప్‌ను అందజేసిన టి ఆర్ కె ట్రస్ట్ అధినేత తోట రామ్ కుమార్



రాజన్న సిరిసిల్లా, నవంబర్ 23 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం లోని లింగంపేట లో నిర్వహించిన కబడ్డీ పోటీలో వేములవాడ రూరల్ మండలం లోని నూకలమర్రి కబడ్డీ జట్టు ఫైనల్లో వీర్నపల్లి పై32 10 తేడాతో కప్ గెలుచుకుంది ఫైనల్లో ఇరు జట్లు నువ్వా నేనా అంటూ పోటీపడ్డాయి చివరకు నూకలమర్రి క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జట్టు గెలుపుసాధించారు . విజేతలైన నూకలమర్రి జట్టుకు టి ఆర్ కె ట్రస్ట్ అధినేత తోట రామ్ కుమార్ కప్ అందజేసి అభినందించారు . అలాగే ఈ జట్టులో పాలకుర్తిసుమంత్ ప్రతిభ గెలువటానికి కృషి చేశాడని అలాగే సెమి ఫైనల్లో మరో క్రీడాకారుడు గుగ్లోత్ జలందర్ సమయ స్ఫూర్తి తోఆడి ఫైనల్లో రావడానికి దోహదం చేసాడు. వీరితోపాటు జట్టు క్రీడాకారులకు నరేష్, తిరుపతి, రాజశేఖర్, భారత్, అజయ్ , అరుణ్ మంచి నైపుణ్యం ప్రదర్శించి కప్ సాధించారు . ఈ సందర్భంగా ఎం పి టి సి బొడ్డు శంకరమ్మ రాములు ,సర్పంచ్ తిరుపతి ,జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు స్వామినేని బాలు, గ్రామస్తులు అభినందించారు

## మృతురాలి కుటుంబానికి టీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం



రాజన్న సిరిసిల్లా, నవంబర్ 23 (నేటినిజం ప్రతినిధి):, వేములవాడ ప్రతినిది వేములవాడఅర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బెజగం లచ్చవ్వ కుటుంబానికి సోమవారం టిఆర్ఎస్ పార్టీ కి చెందిన గ్రామ అధ్యక్షులు మెడికల్ రాజు తో పాటు స్థానిక సర్పంచ్ ఉరడి రామ్ రెడ్డి ,వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉరడి ప్రవీణ్,ఉప సర్పంచ్ తాడెం శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి రూ . 1000 ,తో పాటు 25 కేజీల బియ్యాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు వారి వెంటసింగిల్ విండో డైరెక్టర్ కట్ట ఎల్లయ్య ,టిఆర్ఎస్ నాయకులు తడెం లచ్చయ్య ,దన పల్లి రవీందర్ ,పార్వతి అంజయ్య ,కు సామల్లయ్య ,ఉరడి కిషన్ , ఎరుకలి కిషన్ , గుండెల్లి శ్రీనివాస్ ,ఉన్నారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంచి మనస్సుతో ఇంతకుముందు ఇప్పుడు ప్రజా ప్రతినిధులు వారు చేసిన ఈ సహాయం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారికి కృతజ్ఞతలు తెలిపారు.

